- జమ్ముకశ్మీర్‌లో ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రదాడి
- తొలి ప్రైవేట్ మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్లాంట్ ప్రారంభం
- కమలకే ఇండియన్ అమెరికన్ల మద్దతు!
- రష్యాకు 10 వేల మంది ఉత్తర కొరియా సైనికులు
- కర్ణాటక ముడా స్కామ్‌లో వీడియో సాక్ష్యం

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 29.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 144 || వెల (Price) రూ.6.50

ద్వాదశి

మంగళవారం, సూర్యోదయం: 6-13, సూర్యాస్తమయం: 5-46. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి ఉదయం 10-32 వరకు, తదుపరి త్రయోదశి. నక్షత్రం: ఉత్తరఫల్గుణి సాయంత్రం 6-34 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-05 నుంచి తెల్లవారుజామున 5-53 వరకు. రాహుకాలం: పగలు 2-52 నుంచి సాయంత్రం 4-18 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-44 నుంచి రాత్రి 11-34 వరకు. అమృతకాలం: ఉదయం 10-24 నుంచి పగలు 12-13 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## బకాసుర రాజ్యం.. భస్మాసుర హస్తం

గరీబోళ్ల ఇండ్లు కూల్చి హైడ్రా పేరిట దందా



- ఓటేయలేదనే హైదరాబాద్ పౌరులపై రేవంత్ పగ
- సీఎం అన్న ఇల్లు కూల్చరు..పేదలవి కూలుస్తరు
- బ్లాక్‌మెయిలింగ్ కోసమే హైడ్రా కూల్చివేతలు
- బుచ్చమ్మది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే
- కాంగ్రెస్ అరాచకంపై అందరం తిరగబడదాం
- బంగారుబాతును అప్పగిస్తే చిప్ప చేతికిచ్చిండ్రు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- మృతురాలు బుచ్చమ్మ కుటుంబానికి పరామర్శ
- హైడ్రా బాధిత చిన్నారి వేదశ్రీకి కేటీఆర్ ఓదార్పు

హైదరాబాద్/ హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ)/ బాలానగర్/అల్లాపూర్: రాష్ట్రంలో బకాసుర రాజ్యం నడుస్తున్నదని, కాంగ్రెస్ పాలన పేదలపాలిట భస్మాసుర హస్తంగా మారిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కూకట్‌పల్లికి చెందిన బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, హైడ్రా అనే అరాచక సంస్థతో సీఎం రేవంత్ చేయించిన హత్య అని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ నేతలు మాధవరం కృష్ణారావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, శంభీపూర్ రాజు, రాగిడి లక్ష్మారెడ్డి, పాటిమీది జగన్మోహన్ రావుతో కలిసి బుచ్చమ్మ కుటుంబాన్ని కేటీఆర్ సోమవారం పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 'మీ ఇంటికి ఏ ఇబ్బందీ రాదు. అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తాం. మీరు అధైర్య పడకండి.. అన్ని విధాలా సాయం చేస్తాం' అని ధైర్యం కల్పించారు. బుచ్చమ్మ భర్తకు 2వ పేజీలో



హైడ్రా కూల్చివేతల కారణంగా ఇంటిని, పుస్తకాలను కోల్పోయిన చిన్నారి వేదశ్రీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కేటీఆర్

హైడ్రాతో, చెరువులతో ఆర్థికశాఖ మంత్రికి ఏం సంబంధం? ఆయన ప్రజెంటేషన్ ఇచ్చి ఐదుగురు బిల్డర్ల పేరు చెప్పారు. ఎందుకిదంతా? బ్లాక్‌మెయిలింగ్ దందానా? పైసలు వసూలు చేసే కథనా? మొత్తం మంత్రులు, నీ (సీఎం) తమ్ముళ్లు, నీ ప్రభుత్వానికి ఇదే పనా? ఇంకో పని లేదా? గరీబోళ్ల ఇండ్లు కూలగొట్టాలి, హైడ్రా దుకాణం చూపెట్టాలి. పెద్ద పెద్ద బిల్డర్ల దగ్గర దందా చేసి, చందాలు తీసుకోవడానికేనా ప్రభుత్వాలు ఉండేది.


– హైడ్రా భయంతో కూకట్‌పల్లిలో ఆత్మహత్య చేసుకున్న బుచ్చమ్మ కుటుంబాన్ని సోమవారం పరామర్శించిన సమయంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# పేదలపై జులుం.. పెద్దోళ్లకు సలాం

## ఇదీ హైడ్రా తీరు.. 'వాసవి అర్బన్' ఉదంతంతో మరోసారి బట్టబయలు!









**ఫొటో నంబర్-1:** నిజాంపేట మున్సిపాలిటీ బాచుపల్లిలోని వాసవి అర్బన్ పేరిట చేపట్టిన బహుళ అంతస్థుల నిర్మాణాన్ని హైడ్రా–నీటిపారుదల శాఖ–మున్సిపల్ అధికారులు పరిశీలిస్తున్న చిత్రమిది. 17.34 ఎకరాల్లో 12 టవర్లతో 23 అంతస్థుల చొప్పున నిర్మిస్తున్న ఈ గృహ సముదాయంలోని 8, 9 బ్లాకులు కోమటి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తున్నాయని అధికారులు తేల్చారు. ఆ మేరకు పదిహేను రోజుల్లో ఆ నిర్మాణాలను తొలగించాలని లేకపోతే తామే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు సదరు వాసవి కంపెనీకి నోటీసులు జారీ చేశారు. గడువు ముగిసి చాలా రోజులవుతున్నది. హైడ్రా–మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు.

**ఫొటో నంబర్-2:** వాసవి అర్బన్ బహుళ అంతస్థుల నిర్మాణంలో 8, 9 బ్లాకులు కోమటికుంట ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తున్నందున సదరు యాజమాన్యం చేసిన ఎన్‌వోసీ విజ్ఞప్తిని తిరస్కరించినట్టుగా నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్‌ఎండీఏ కమిషనర్‌కు గత నెల 13న రాసిన లేఖ ఇది. గత నెల 2న హైడ్రా అధికారులతో తమ ఇంజినీర్లు కలిసి సైట్‌ను పరిశీలించగా ఎఫ్‌టీఎల్ పరిధిని పూడ్చివేయడంతో కుంట సామర్థ్యం తగ్గిపోయిందని, పైగా ఎఫ్‌టీఎల్ పరిధిలో పెద్ద ఎత్తున నిర్మాణ సామగ్రిని కూడా ఉంచారని అందులో పేర్కొన్నారు.

- కోమటికుంట చెరువులోనే బహుళ అంతస్థుల నిర్మాణం
- రెండు నెలల కిత్రం సైట్‌ను పరిశీలించిన అధికారులు
- ఎఫ్‌టీఎల్‌లో ఉందని తేల్చిన హైడ్రా- ఇరిగేషన్ శాఖలు
- 15 రోజుల గడువు ఇస్తూ నీటిపారుదల శాఖ నోటీసులు
- గడువు దాటి నెలన్నర గడిచినా వాసవిపై నేటికీ చర్యల్లేవ్!
- అటువైపు వెళ్లేందుకు మొండికేస్తున్న హైడ్రా బుల్డోజర్లు
- అక్రమమని తేలినా చర్యలకు చేతులు రాని అధికారులు
- ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకోవడమే కారణమని హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వర్గాల్లో విస్తృతంగా చర్చ

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): వాసవి గృహ సముదాయం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని హైడ్రాతో కలిసి అధికార యంత్రాంగం తేల్చింది. నోటీసులు ఇచ్చింది. మరి.. సామాన్యుడిపైకి వెళ్లిన బుల్డోజర్ ఈ పెద్దోళ్ల నిర్మాణాల దగ్గరికి పోయేందుకు ఎందుకు జంకుతున్నది? నోటీసులు ఇచ్చినా, హెచ్‌ఎండీఏ లేక్ ప్రొటెక్షన్ కమిటీ నిర్ధారించిన మ్యాపులో చెరువు ఆక్రమణకు గురైనట్టు స్పష్టమవుతున్నా, హైడ్రాను అడ్డుకున్నదెవరు? తెరవెనక జరిగిన రాజీ ప్రయత్నాలేంటి? ఇప్పుడు ఇవే సందేహాలు అనేక మందిలో ఉన్నాయి. 'నోటీసులిస్తే మీరు కోర్టుకు పోతారు. స్టే తెచ్చుకుంటారు. అందుకే నోటీసులు ఇవ్వడం లేదు' అని పేదలకు గడుసుగా జవాబిచ్చిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ పెద్దోళ్ల వరకు వచ్చేసరికి చక్కగా నోటీసులిచ్చి కూడా ఎందుకు మౌనంగా ఉండిపోయారు. దుర్గం చెరువు పరిధిలోని అమర్ సొసైటీలో సీఎం సోదరుడు తిరుపతిరెడ్డికి నోటీసులు ఇచ్చి స్టే వచ్చే దాకా ఎందుకు వేచి చూశారు? అందుకే పేదోళ్లకే హైడ్రా, పెద్దోళ్లతో హైడ్రామా అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత రెండు నెలలుగా హైదరాబాద్ 2వ పేజీలో

## మీ ఇండ్లు వద్దు.. రెండు లక్షలూ వద్దు

- పేదోళ్లు రోడ్డున పడటమేనా అభివృద్ధి అంటే?
- కట్టుడు ఆపి.. కూల్చేసుడే పనిగా పెట్టుకున్నరు
- ఆరు గ్యారెంటీలన్నరు.. అరిగోస పెడుతున్నరు
- ఫ్రీ బస్సులు కాదు.. నీడ కల్పించండి చాలు
- మూసీ పరీవాహక బాధితుల గోడు 2

## ఫ్చ్.. హైదరాబాద్ రియల్టీ



వెలవెలబోతున్న నిర్మాణ రంగం

ఇండ్ల ధరల పెరుగుదలలో దేశంలోనే చివరిస్థానానికి!

ప్రధాన నగరాలతో పోల్చితే పడిపోయిన డిమాండ్ 10

ప్రముఖ రియల్టీ కన్సల్టెన్సీ ప్రాప్‌టైగర్ నివేదికలో వెల్లడి

## మూడు నెలల్లో 800 కోట్లు నష్టం



- హైడ్రాతో 3 జిల్లాల్లో పడిపోయిన రిజిస్ట్రేషన్లు
- కూల్చివేతలతో కొనుగోలుదారుల ఆందోళన 2

## విద్యుత్తు చార్జీల పెంపు ప్రతిపాదనలకు ఈఆర్సీ నో

1800 కోట్ల పెంపును తిరస్కరించిన కమిషన్

ఫలించిన బీఆర్‌ఎస్ పోరాటం 8



## ఆగిన మరో ఆటోడ్రైవర్ గుండె

పది నెలలుగా కరువైన ఉపాధి

గుండెపోటుతో కుప్పకూలిన వెంకటేశ్వర్లు 8

## జేఈఈ మెయిన్స్ షెడ్యూల్ విడుదల 8


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| | 123 | 210 |
| ₹ 74 | Retail Live Bird kg | Skin Less kg |
| | 145 | 239 |

Conditions Apply

Issued in the interest of consumers


## 2028లో నియోజకవర్గ పునర్విభజన

వచ్చే ఏడాది జనగణన.. సెన్సస్‌కు 31 ప్రశ్నల జాబితా ఇప్పటికే సిద్ధం

2026లో జనాభా లెక్కల ప్రకటన.. కులగణనపై నిర్ణయం తీసుకోని కేంద్రం



న్యూఢిల్లీ, అక్టోబర్ 28: దేశంలో జనగణన నిర్వహించేందుకు ఎట్టకేలకు అడుగులు పడుతున్నాయి. వచ్చే ఏడాది ఆరంభంలో జనాభా లెక్కల సేకరణ మొదలు కానున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. జనగణనతో పాటు జాతీయ జనాభా రిజిస్టర్(ఎన్‌పీఆర్)ను అప్‌డేట్ చేయనున్నట్టు, ఈ డాటాను 2026లో ప్రకటించనున్నట్టు పేర్కొన్నాయి. అయితే, ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. జనాభా లెక్కల సేకరణలో భాగంగా దేశప్రజలను అడిగేందుకు రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషన్ కార్యాలయం 31 ప్రశ్నలు సిద్ధం చేసినట్టు సమాచారం. గతంలో అడిగినట్టుగా కుటుంబ పెద్ద లేదా సభ్యులు ఎస్సీ లేదా ఎస్టీ వర్గానికి చెందిన వారా? అనే ప్రశ్న సైతం ఇందులో ఉన్నట్టు తెలుస్తున్నది. కాగా, 7వ పేజీలో



2024 సంవత్సరానికిగాను 'ఏఎన్నార్ జాతీయ అవార్డు'ను బాలీవుడ్ నట దిగ్గజం అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా మెగాస్టార్ చిరంజీవి అందుకున్నారు. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో నాగార్జున, సినీ ప్రముఖుల సమక్షంలో ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం అట్టహాసంగా సాగింది.

## రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి

- 11 నెలల్లో ముగ్గురు ఐఏఎస్‌ల మార్పు
- తాజాగా 11 మంది ఐఏఎస్‌ల బదిలీ
- ముగ్గురు ఐఎఫ్‌ఎస్‌లకూ స్థానచలనం
- ఐఅండ్‌పీఆర్ కమిషనర్‌గా హరీశ్
- పురపాలక శాఖ ఎండీగా టీకే శ్రీదేవి



నారాయణరెడ్డి



హరీశ్

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణరెడ్డి బదిలీ అయ్యారు. గత 11 నెలల్లో ఆయనకు ఇది నాలుగో బదిలీ కాగా, రంగారెడ్డి జిల్లాకు అయన మూడో కలెక్టర్. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 11 మంది ఐఏఎస్‌లు, ముగ్గురు ఐఎఫ్‌ఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో పలువురు అధికారులను గత 11 నెల్లలో రెండుమూడు చోట్లకు బదిలీ చేయడం గమనార్హం. గతంలో వాణిజ్య పన్నులశాఖ కమిషనర్‌గా పనిచేసిన టీకే శ్రీదేవిని ఆగస్టు 3న ఎస్సీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. మూడు నెలలు కాకముందే ఇప్పుడు పురపాలకశాఖ కమిషనర్, ఎండీగా బదిలీ చేశారు. మరో అధికారి హరీశ్ ఆర్ అండ్‌బీ శాఖ సంయుక్త కార్యదర్శిగా ఉండగా ఆగస్టు 3న రెవెన్యూ శాఖకు బదిలీ చేశారు. ఇప్పుడు ఐఅండ్‌పీఆర్ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. సోమవారమే ఆయన బాధ్యతలు స్వీకరించారు. శశాంకను జనవరి 3వ తేదీన మహబూబాబాద్ నుంచి రంగారెడ్డి జిల్లా 6వ పేజీలో

## అంగరక్షకులపైనే అనుమానం?

- సీఎం భద్రతా సిబ్బందిలో మార్పు
- బెటాలియన్ పోలీసుల తొలగింపు
- రాత్రికి రాత్రే తప్పించిన ఐఎస్‌డబ్ల్యూ
- వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ గార్డ్స్
- సచివాలయం చుట్టూ 2 కి.మీ ఆంక్షలు
- కానిస్టేబుళ్ల నిరసనతో అప్రమత్తం

హైదరాబాద్, అక్టోబర్28 (నమస్తే తెలంగాణ ): బెటాలియన్ పోలీసుల నిరసనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రతపై ఐఎస్‌డబ్ల్యూ (ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్) దృష్టి సారించింది. సీఎం ఇంటి వద్ద భద్రతా విధులు నిర్వర్తించే టీజీఎస్పీ బెటాలియన్ పోలీసులను తొలగించారు. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల గార్డులను నియమించారు. ఆందోళనకారుల నుంచి ఎటువంటి ముప్పు తలెత్తకుండా ఉండేందుకు సెక్రటేరియట్ 5వ పేజీలో



ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బెటాలియన్ కానిస్టేబుళ్లను అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న పోలీసులు

### 21 మంది బెటాలియన్ పోలీసుల అరెస్ట్

ధర్నాచౌక్ వద్ద నిరసన.. షోకాజ్ నోటీసులు

## రేవంత్‌లో విషం తప్ప విజన్ లేదు



- కంచెల్లేని పాలన కాదు..ఆంక్షల పాలన
- భరోసా ఎగ్గొట్టిండు.. బోనస్ బోగస్ చేసిండు
- ఏటా లక్ష కొలువులని నిరుద్యోగులకు టోపీ
- పోలీసులను పోలీసులతోనే కొట్టిస్తారా?
- సెలవు అడిగితే ఉద్యోగాలు ఊడబీకుతరా?
- పిల్లలు, ముసలోళ్లను రోడ్డు మీదికి తెచ్చిండు
- ఒక్క డీఏతో పండుగ చేసుకొమ్మంటున్నడు
- అవినీతిపై ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై కక్ష
- ఫ్యామిలీ ఫంక్షన్‌ను రేవ్‌పార్టీ అంటూ బద్నాం
- రేవంత్‌కు సహాయమంత్రిలా బండి సంజయ్
- పండుగ, పెండ్లిళ్ల సీజన్‌లో 163 సెక్షనా?
- ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ నిప్పులు

హైదరాబాద్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి మెదడులో విషం తప్ప విజన్ లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కంచెలు లేని పాలన తెస్తానని చెప్పి..ఆంక్షల పాలన తెచ్చాడని, 11 నెలల్లో అన్ని వర్గాలను మోసం చేసి పీడిత పాలన సాగిస్తున్నాడని, గ్యారెంటీలు అమలు చేయాలని అడిగిన పాపానికి ప్రతిపక్షాలను నోటికొచ్చినట్టు తిడుతున్నడని రేవంత్ తీరుపై నిప్పులు చెరిగారు. ఏ వర్గానికీ ఇచ్చిన హామీలు నెరవేరక వారంతా రోడ్డెక్కడంతో రాష్ట్రం ఆందోళనలతో అట్టుకుడుతున్నదని చెప్పారు. కేసీఆర్ మానవీయ కోణంలో ప్రారంభించిన పథకాలను కూడా అటకెక్కించారని మండిపడ్డారు. రైతుబంధు ఎగ్గొట్టి, బోనస్‌ను 3వ పేజీలో